



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
నవంబరు 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# కోటి మంది మహిళలకు చీరల పంపిణీ లక్ష్యం


### ::: సీఎం రేవంత్‌రెడ్డి

- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ ప్రారంభం
- 2034 నాటికి కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సీఎం
- మహిళా సంఘాల ఉత్పత్తులకు అమెజాన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ ప్రయత్నాలు
- పంపిణీని పండుగలా నిర్వహించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్: మహిళలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో 'తెలంగాణ సారె' కార్యక్ర మాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వెల్లడిం చారు. "ప్రజా ప్రభుత్వం మహిళల ఎదుగుదలకు అత్యంత ప్రాధాన్యంనిస్తూ, వారిని ప్రతి స్థాయిలో ప్రోత్సహిస్తూ పలు పథకాలు అమలు చేస్తోంది. పుట్టింట్లో సోదరులు సారె పెట్టే సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ మహిళను చెల్లెల్లాగా భావించి చీర అందిస్తున్నాం" అని ఆయన అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం నెక్లెస్ రోడ్డులోని ఆమె విగ్రహానికి ముఖ్య మంత్రి పూలమాల అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులతో కలిసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల నాయకులతో మాట్లాడిన రేవంత్ ఈ పథకం ఉద్దేశాలను వివరించారు. తర్వాత సచివాలయం నుంచి జిల్లాలకు వీడియో కా న్ఫరెన్స్ ద్వారా ఎస్‌హెచ్‌జీ సభ్యులతో కూడా మాట్లాడారు. ఇందిరాగాంధీ ధైర్యం, దూర దృష్టి భారత్‌కు ప్రపంచంలో గుర్తింపు తెచ్చిందని చెప్పిన సీఎం, ఆమె స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతోందని తెలిపారు. "2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఆర్టీసీ బస్సుల్లో

(మిగతా 2వ పేజీలో)



# కేటీఆర్‌ను కలిసిన యూఎస్ కాన్సుల్ జనరల్

- నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్‌తో సమావేశం
- అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధులూ హాజరు
- భారత్-అమెరికా సంబంధాలపై మర్యాదపూర్వక చర్చ

హైదరాబాద్, నవంబర్ 19: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి కేటీఆర్‌ను అమెరికా కొత్త కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల హైదరాబాద్‌కు కాన్సుల్ జనరల్‌గా నియమితులైన ఆమె, నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. ఈ భేటీ సందర్భంగా అమెరికా రాయబార కార్యాలయం రాజకీయ వ్యవహారాల మినిస్టర్-కౌన్సిలర్ అరోన్ కోప్, ఆర్థిక వ్యవహారాల విభాగానికి చెందిన మెరెడిత్ మెట్లర్ తదితరులు కూడా పాల్గొన్నారు. కొత్త పదవిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర నాయకత్వంతో సాంప్రదాయిక పరిచయం కోసం ఈ సమావేశం జరిగిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.



## మారేడుమిల్లి అడవుల్లో
# మరో భారీ ఎన్‌కౌంటర్

### మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!

- 7గురు మావోయిస్టుల మృతి
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

మారేడుమిల్లి : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరో సారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాం తంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావో యిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా గుర్తించారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ కూడా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంప చోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలి పారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. నిన్న అ ల ్లా రి

# భవిష్యత్తు తరాలకు మేలు చేకూర్చేలా..

- '2047 విజన్' రూపకల్పన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి
- రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి చాటడమే లక్ష్యం



హైదరాబాద్: తెలంగాణ గత రెండేళ్లలో సాధించిన ప్రగతి, రాష్ట్ర భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. '3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధన సీఎం రేవంత్‌రెడ్డి కల. దీన్ని సాకారం చేసే దిశగా ప్రతీ ఒక్కరం అడుగులు వేస్తున్నాం, ఈ లక్ష్య సాధనలో అందరినీ భాగస్వాములు చేసి సమగ్ర డాక్యుమెంట్ రూపొందించే బాధ్యతను సీఎం నాకు అప్పగించారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ప్రభుత్వం ఐఎస్‌బీతో ఒప్పందం కుదుర్చుకుంది. గ్లోబల్ సమ్మిట్

(మిగతా 2వ పేజీలో)



## హెచ్1-బీ వీసాలపై యూటర్న్..

- ట్రంప్ వ్యాఖ్యలతో భారతీయ నిపుణులకు ఊరట
- విదేశీ టెక్ నిపుణులను అమెరికాకు స్వాగతిస్తామన్న ట్రంప్



# కవిత అరెస్టు

- సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన
- సింగరేణి భవన్ ఎదుట ఆందోళనకు దిగిన కవిత
- కవితను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

## భగవాన్ సేవాస్ఫూర్తి కోట్లాది మందిని నడిపిస్తున్నాయి

- శ్రీసత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోదీ
- బాబా బోధనలు పుస్తకాలు, ఆశ్రమ గోడలకే పరిమితం కాలేదు
- గుజరాత్ భూకంప సమయంలో సేవాదళ్ సేవలు నిరుపమానం
- సెంట్రల్ ట్రస్టు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని
- సత్యసాయి జ్ఞాపికగా వంద నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల
- హాజరైన చంద్రబాబు, పవన్, సచిన్, ఐశ్వర్యారాయ్

# ట్రిబ్యునల్స్ చట్టానికి సుప్రీం బ్రేక్



- పాత నిబంధనలనే కొత్త రూపంలో తెచ్చిందని కేంద్రంపై కోర్టు ఆగ్రహం
- చైర్మన్, సభ్యుల నాలుగేళ్ల పదవీకాలం రద్దు
- కోర్టు తీర్పులను అతిక్రమించకూడదని పార్లమెంట్‌కు హెచ్చరిక
- ట్రిబ్యునళ్లకు స్వతంత్రత, స్థిరత్వం తప్పనిసరి అని వ్యాఖ్య
- నేషనల్ ట్రిబ్యునల్స్ కమిషన్ ఏర్పాటు పైన కేంద్రానికి ఆదేశం
- పూర్వ పదవీకాల నిబంధనలు మళ్లీ అమలు చేయాలని ధర్మాసనం స్పష్టం

న్యూఢిల్లీ: దేశంలోని ట్రిబ్యునల్స్ వ్యవస్థకు సంబంధించిన 2021 సంస్కరణల చట్టంపై సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం వెలువరించింది. చట్టంలో చేర్చిన అనేక నిబంధనలు పూర్వంలో కోర్టు స్పష్టంగా కొట్టివేసినవి కావడంతో, అదే అంశాలను స్వల్ప మార్పులతో మళ్లీ ప్రవేశపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టానికి సంబంధించిన ముఖ్య నిబంధనలను రద్దు చేస్తూ కేంద్రంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ట్రిబ్యునల్స్ ప్రిసైడింగ్ అధికారుల నియామకం, పదవీకాలం, సేవా నిబంధనలపై ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను కోర్టు తీవ్రంగా అభ్యంతరించింది. కోర్టు గతంలో ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను విస్మరించి,

(మిగతా 2వ పేజీలో)

## నేటి నుంచి కొత్త వైన్‌షాపుల లైసెన్సుల జారీ



- డిసెంబర్ 1 నుంచి వైన్‌షాపులు కొత్త యజమానుల చేతుల్లోకి
- రాష్ట్రవ్యాప్తంగా 2,620 షాపులకు లైసెన్సుల మంజూరు

# కార్మికుల పక్షాన నిలబడి ,వాళ్ళ హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన ప్రజాల నాయకుడు

## ఆదర్శ కమ్యూనిస్టు చింతల భూపాల్ రెడ్డి
## కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19 : యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మాజీ కార్యదర్శివర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్ర సందర్భంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గారు విచ్చేసి మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు అంటే చింతల భూపాల్ రెడ్డి నిదర్శనం అని అన్నారు.అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి హత్య అనంతరం చౌటుప్పల్ ప్రాంత ఉద్యమం ఎదుర్కొన్న సమయంలో పార్టీకి అంది వచ్చిన నికాసైన మార్క్సిస్ట్ కార్యకర్త చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు .ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా బ్రతికి చూడు దాని విలువ తెలుస్తుందని .ఈ రోజుల్లో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకుల కాలంలో అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన నేత పేదల సమస్యల పై పోరాటాల రూపకర్త, కార్మిక కర్షక నాయకులు శత్రువుతో కూడా ప్రేమించబడి గుణం కలిగిన వాడు యువ కార్యకర్తల తయారీదారుడు, ఎర్రజెండాను కార్యకర్తల ను కంటికి రెప్పల కాపాడుకున్న కాపలాదారి, శత్రువులాల్లో కూడా అభిమానులు కలిగిన నాయకుడు కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు. సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ చింతల భూపాల్ రెడ్డి తొలి రోజుల్లో ఒకపక్క కాంగ్రెస్ దాడులు, మరోపక్క పీపుల్స్ వారు దాడుల నిర్బంధాలకు ఎదురొడ్డి చౌటుప్పల్ మండలంలో సిపిఎం పార్టీని నిలబెట్టడంలో ముఖ్య భూమిక పోషించిన నాయకుడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ లో యువజన ఉద్యమంలో ముందు వరుస లో ఉండి ఆ తర్వాత ఈ ప్రాంతంలో వెలసిన అనేక పరిశ్రమలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా బ్రతుకుతెరువు కోసం పనికి వచ్చిన వాళ్ళ సమస్యలపై ఎటువంటి భేదం లేకుండా స్పందించి ఆపదలు ఆదుకున్న నాయకుడు కార్మికుల పక్షాన నిలబడి ,వాళ్ళ హక్కుల కోసం నిరంతరం కృషి చేసి పార్టీని నిలబెట్టిన నాయకుడని అన్నారు. చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్ర లో వేలాదిమంది ఆయన అభిమానులు పాల్గొని చౌటుప్పల్ మున్సిపాలిటీ వీధుల గుండా కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం వద్ద నివాళులర్పించి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేష్ ,మాటూరు బాలరాజు, బూరుగు కృష్ణారెడ్డి ,ఎండి పాషా, గంగాదేవి సైదులు ,గోశిక కరుణాకర్ ఆనగంటి వెంకటేష్, విప్లవై వెంకటేష్, చింతల దామోదర్ రెడ్డి ,పాండు, చీర్క సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, కుమారుడు చింతల విప్లవ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి ,అవ్వారి గోవర్ధన్, రాగిరి కిష్టయ్య, అవ్వారి రామేశ్వరి, చీరిక అలివేలు, చింతల సుదర్శన్, బత్తుల విప్లవ్ ,ఉష్కాగుల రమేష్ ,జటంగి కృష్ణ, వేలాదిమంది కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది..

# ప్రజా పోరాటాల రథసారధి నూరేళ్ల సిపిఐ పార్టీ

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19 : వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి, ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సిపిఐ అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.నేడు సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ,సిపిఐ నూరేళ్ల చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నిర్వహిస్తున్నటువంటి బస్ జాత చౌటుప్పల్ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజపు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ రాజకీయ పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ వారు నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసి బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అని, పార్టీ నేతలపై అనేక కుట్ర కేసులు పెట్టి,అనేక మందిని జైల్లో నిర్బంధించారని, అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర ప్రా అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర బాగాన నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ దేశంలో పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రజాఉద్యమాలే ఊపిరిగా,100 సంవత్సరాలలో ఎన్ని ఆటుపోట్లు అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని, అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు ఉన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడం మూలాన కార్పొరేట్ శక్తులు ఆగడాలు మితిమీరి పోయాయని, దేశంలోని సహజ సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టే విధానాలను ఈ పాలక ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయని, వీటిని ప్రజాస్వామ్యవాదులు కమ్యూనిస్టులు తిప్పి కొట్టాలని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి ఎమ్మెల్సీ నెల్లికండి సత్యం సత్యం రాష్ట్రంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో తమ కార్యచరణ కొనసాగుతుందని, త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ, దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి దేశంలో దళిత మైనార్టీ వర్గాలపై దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని, అంటరానితనం కుల, మతాల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టే ప్రయత్నాలు పాలకపక్షాలు కొనసాగిస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,బచ్చనగోని గాలయ్య, ఎండీ. ఇమ్రాన్, బోడ సుదర్శన్,దుబ్బాక భాస్కర్, పగిల్ల మోహనరెడ్డి,కలకొండ సంజీవ, కొండూరి వెంకటేష్,పిల్లి శంకర్,ఉడుత రామలింగం,టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలందించిన..స్వర్గీయ ఇందిరాగాంధీ

## దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19 : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ స్మారక భవన్ లో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తనంతరం మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానిగా సేవలందించిన ఇందిరాగాంధీ అని అన్నారు.ఆమె దేశానికీ చేసిన సేవలను కొనియాడారు.దేశ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి హరిజన గిరిజనలకు భూ పంపిణీ రాజభరణాల రద్దు బ్యాంకుల జాతీయకరణ చేసిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు. మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం రాజీవ్ స్మారక ఆర్గనేషన్ నల్ల నరసింహ, ఐ ఎన్ టి సి యు నాయకులు ఎన్ఎస్ఈఐ నాయకులు చౌటుప్పల్ మండల నాయకులు చౌటుప్పల్ మున్సిపాల్ నాయకులు పెయింటర్ యూనియన్ డివిజన్ నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# కల్వకుంట్ల కవిత అరెస్టు

### సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన
### సింగరేణి భవన్ ఎదుట ఆందోళనకు దిగిన కవిత
### కవితను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో గల సింగరేణి భవన్ వద్ద ఆందో ళనకు దిగిన కవితను అదుపులోకి తీసుకున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కవిత సింగరేణి భవన్ ఎదుట బైఠా యించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపెండెంట్ ఉద్యోగులను పునరుద్ధరిం చాలని ఆమె అన్నారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభు త్వమని ఆమె విమర్శించారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కవితతో పాటు బైఠాయించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ జి వెంకట్ రామ్‌రెడ్డి




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19 : చౌటుప్పల్ పురపాలక సంఘ పరిధిలో కోతుల బెడద విపరీతంగా ఉన్నందున ప్రజల అర్జీల మేరకు కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి కోతులను పట్టించే వారిని పిలిపించి ప్రధానంగా విద్యార్థినిలకు ఇబ్బంది కలుగుతుందని ప్రిన్సిపల్ అర్జీ మేరకు కోతులను తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల బంగారుగడ్డ నందు క్రీడా ప్రాంగణంలో పట్టించడం,పట్టిన కోతులను అడవి ప్రాంతాలలో వదిలివేయడం జరుగుతుంది.కమిషనర్ పర్యవేక్షిస్తూ అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పనిచేయాలని వారికి ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పాఠశాల ప్రిన్సిపల్ విజిత, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది..



## ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ : మాజీ ప్రధాని ఉక్కు మహిళా శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవరకొండ పట్టణంలో ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారతదేశానికి అపూర్వ సేవలు అందించిన మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా నిలిచిన శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ. ఇందిరా దేశ నిర్మాణంలో చేసిన కృషి, పేదల సంక్షేమానికి చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు, దేశ భద్రత–అభివృద్ధికి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆమె నాయకత్వం భారత యువతకు స్ఫూర్తి ప్రదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, విద్యార్థి సంఘ ప్రతినిధులు పాల్గొని, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువతలో ప్రజాస్వామిక విలువలు, దేశభక్తి, సేవాస్ఫూర్తి పెంపొందించే దిశగా ఇందిరా గాంధీ జీవితం మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి వెంకటేశ్వర్లు, యేకుల అంబేద్కర్,ఎండి ఇమ్రాన్, పొట్ట ప్రభు, నాగటి హరీష్ యుగేందర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

కొండ మల్లేపల్లి నవంబర్ 19 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కొండమల్లె పల్లీ నగర శాఖ ఆధ్వర్యంలో (స్త్రీ శక్తి దివాస్) ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నగర కన్వీనర్ బీ. సుస్మిత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఝాన్సీ లక్ష్మీ బాయి, రాణి రుద్రమదేవి వంటి మహనీయ స్త్రీలను ఆదర్శంగా తీసుకుని వారి యుద్ధ నైపుణ్యం, ధైర్యసాహసాలను జీవితంలో అలవరచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్,నగర కార్యదర్శి పర్వతం దినేష్, సంయుక్త కార్యదర్శి చరణ్, ఈశ్వర్ ఐత రాజు కొండల్, అనుష్క, స్పంధన, వైనవి కళాశాల ఏబీవీపీ అధ్యక్ష కార్యదర్శులు , కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## హామీ ఇచ్చి ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు
### ::: జనహృదయనేత చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 19( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మృతి చెందిన పిల్లల భవిష్యత్తు కోసం అదనంగా లక్ష రూపాయల సహాయాన్ని అందిస్తానని మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డికుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో కార్యకర్తల ద్వారా అందించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లవేళలా పార్టీ కార్యకర్తలకు నిరుపేద కుటుంబాలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నర్సింహ్మాసీనియర్ నాయకులు చెక్క నర్సింహ్మా బైకని నరేందర్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్ మాజీ వార్డు మెంబర్ బో యినినర్సింహ్మా యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు జున్ను చింతల లింగస్వామి,మినుగు గోపాల్ ఏపూరి శివయ్యదుర్గం ముత్యాలుపెద్దగోని వెంకటేష్ పెద్దగోని కృష్టయ్య తదితరులు పాల్గొన్నారు



## ఇ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబనికి బియ్యం అందజేత

ప్రత్యేక ప్రతినిధి (వార్తామిర్రర్) నవంబర్ 19:– నల్లగొండ జిల్లా మండలం గట్టుప్పల. నవంబర్19( వార్త మిర్రర్): నాగరాజుగౌడ్ గట్టుప్పల మండల కేంద్రం లో ఇటీవల పగిల్లా శంకరయ్య మృతి చెందడం తో కుటుంబ సబ్యులను బుధవారం ఈఎల్వి బాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల అశోక్ వారిని పరామర్శించి క్వింటాల్ బియ్యం అందజేశారు. వారి పిల్లల చదువులకు వారి ఇంటి నిర్మాణానికి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరిగే శంకర్, బండమీది కిరణ్, పెదగని మనోజ్,పగిల్లా శంకరయ్య,వెంకటయ్య,పెదగాని నాగరాజు ప్రవీణ్ రెడ్డి, మాధగని సందీప్, మకం అజయ్,బొట్ట శ్రవణ్,బండారు నరేష్,దుబ్బాక వెంకట్, డీజె మహేష్ సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి

## ఇందిరమ్మ చీరల పంపిణీ లో పాల్గొన్న డిప్యూటీ మేయర్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19: మాజీ ప్రధానమంత్రి, దేశ చరిత్రలో అపూర్వ ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తరువాత నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న అత్యంత క్లిష్ట సమయంలో దేశాన్ని ముందుండి నడిపించిన ధీర నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని చెప్పారు.బ్యాంకుల జాతీయీకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం తీసుకువచ్చి పేదల కోసం భూముల పంపిణీ చేయడం, పేదలకు గృహాల నిర్మాణం %-% ఇవి అన్నీ ఇందిరమ్మ పాలనలోనే సాధ్యమైందని సీఎం విశ్లేషించారు. పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో దేశాన్ని కాపాడిడింది ఇందిరమ్మ పేర్కొన్నారు.తర్వాత సీఎం రేవంత్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను అందజేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

# తార్నాకాలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి బస్తీ బాట

## రోడ్ల సమస్యలపై లోతైన సమీక్ష - వెంటనే మరమ్మతులకు ఆదేశాలు



తార్నాక, వార్త మిర్రర్ నవంబర్ 19.... నగరంలోని తార్నాకా పరిసరాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేందుకు బస్తీ బాట పాదయాత్రను గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బుధవారం చేపట్టారు. ఆమెతో కలిసి టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొన్నారు.డిప్యూటీ మేయర్ మార్గదర్శకత్వంలో జీహెచ్ ఎంసి అధికారుల వల్ల రహదారుల స్థితి, డ్రైనేజీ లైన్లు, గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే స్థానాలను పరిశీలించారు.కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు, తక్షణ చర్యలు అవసరమైన పాయింట్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు ఇకపై వాయిదా పడకుండా తక్షణమే పరిష్కారం చూపిస్తామన్నారు. జిహెచ్ఎంసి అధికారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించామని చెప్పారు.ప్రజలు సంతృప్తి చెందే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.అదనంగా, డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు, స్ట్రీట్ లైట్ల లోపాలు, మురుగు నీటి సమస్యలు, ఫుట్‌పాత్ దెబ్బతినడం వంటి అంశాలను కూడా అధికారులు నమోదు చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ సూచించారు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని, తమ ప్రాంత సమస్యలను వివరించారు. ప్రజలు ఇచ్చిన సూచనలను భవిష్యత్‌లో అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగార్జున నగర్ లోని సీనియర్ సిటిజన్స్ ఫోరం (ఎఫ్ ఎస్ సిటీ) అధ్యక్షుడు టీవీ రావు స్థానికంగా విద్యుత్తు స్తంభాలు శిథిలావస్థకు చేరుకొని వంగి పోయి ప్రమాద కరంగా మారాయని, ఫుట్ పాత్ పై పెరిగిన చెట్ల కొమ్మలతో విద్యుత్తు అంతరాయం కలుగుతుందని వారికి ఫిర్యాదు చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన డిప్యూటీ మేయర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనించారు. జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ. సువర్ణ, డి.ఈ మాధవి, ఏ.ఈ.వేణు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

# స్వచ్ఛంధ సంస్థలకు ప్రోత్సాహం: మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19....నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ లో ని వాసవి డయగ్నస్టిక్ సెంటర్ లో బాలానగర్ లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. అదే విధంగా ఈ కేంద్రంలో కొత్తగా నెలకొల్పిన ఎక్స్ రే, ఈ.సీ.జీ. పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ వైద్య, విద్యా సదుపాయాలకు తాము ప్రాధాన్యతను ఇస్తూ కొత్తగా మూడు ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఉచిత సేవలు అందించే సంస్థలను తమ వంతు ప్రోత్సహిస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్ కుమార్, ధన శేఖర్, శ్యామల్ రావు, గుండి శ్రీనివాస్, సుభోద్ గుప్తా, మహంకాళి ఉమా మహేశ్వర్, నేతలు పుప్పల్ల విరేశం గుప్తా, సీ.ఎస్. నరసింహ రావు, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ క్యాంపస్‌లో జార్జిరెడ్డి పిడిఎస్‌యూ భారీ స్టూడెంట్ ర్యాలీ

## ఓయూ అభివృధిపై ముఖ్యమంత్రి హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19 (సాక్ష్యం )....ఓయూ స్టూడెంట్ ఎజెండాను అమలు చేయాలని, ముఖ్యమంత్రి డిసెంబర్ పర్యటనలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో సైన్స్ కాలేజ్ నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు వందలాది విద్యార్థులతో భారీ స్టూడెంట్ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో విద్యార్థుల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ , రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి (ఓయూ ప్రెసిడెంట్ ) లు మాట్లాడుతూ తెలంగాణలోనే ప్రఖ్యాత ప్రభుత్వ విశ్వవిద్యాలమైన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఓయూ విద్యార్థుల సమస్యలు మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీ లో పర్యటించి ఇచ్చిన హామీ ప్రకారం ఓయూ అభివృధి విద్యార్థుల కేంద్రంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ క్షేత్ర స్థాయిలో సమస్యల పై అధ్యయనం చేసి స్టూడెంట్ ఎజెండా రూపొందించిందని, దానిని అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా ఓయూ విద్యార్థులు నెల నెల ఫీజులు చెల్లించి మెస్ కొన్నుకునే దుస్థితి మారకపోవడం దారుణమని అన్నారు.తక్షణమే ఓయూ లో మెస్ డిపాజిట్ల పేరుతో ముందస్తు ఫీజులు వసూలు చేసే పద్ధతిని రద్దు చేసి, విద్యార్థులకు ఉచిత మెస్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఓయు విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని,రీసెర్చ్ స్కాలర్స్ కు, స్టూడెంట్స్ కు ప్రతి నెల ముఖ్యమంత్రి ఫెలో షిప్ ఇవ్వాలని,ఓయూ విద్యార్థుల స్కాలర్షిప్ ను డబుల్ చేయాలనీ, యూనివర్సిటీలో కోర్సు ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు తగ్గించాలని, టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు విడుదల చేయాలని,విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. ఓయు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి , విద్యార్థుల సంక్షేమం కోసం మరియు స్టూడెంట్స్ ఎజెండా అమలు కోసం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ దశల వారీ ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. విద్యా వేత్తలను, ప్రజా పతినిధులను, రాజకీయ పార్టీలను కలిసి ఓయూ విద్యార్థులకు మద్దతు కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిజార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఏం.వెంకటేష్,ఎస్.అంజి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు క్రాంతి, తిరుపతి, మధు, విజయ్, మేనక, గాయత్రి ,రమ్య, సింధు, వర్షిణి,బాలకృష్ణ,పవన్,అక్బర్, నితిన్, సతీష్, లోకేష్, సదానందం, భాను ప్రకాష్, నూతన్, అశోక్,కార్తీక్,చందు, వినీల్, హర్షిణి, స్వప్న, ప్రణీత, నవ్య తదితరులు నాయకత్వం వహించారు.

# శిల్పారామంలో గాంధీ శిల్పబజార్



మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ మరియు డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ఘ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు నిర్వహిస్తున్న “ గాంధీ శిల్ప బజార్ “ హస్తకళల మేళ సందర్శకులను ఆకట్టుకుంటుంది. కార్పెట్స్, ఖాదీ షర్ట్స్, కలంకారీ, గొల్లబామ, పోచంపల్లి, గద్వాల్, వేంకటగిరి చీరలు, మెటల్ క్రాఫ్ట్, లెతెర్ క్రాఫ్ట్, మధుబని పెయింటింగ్స్, బొబ్బిన్ లేస్ వర్క్స్, మరిఎన్నో వివిధ రాష్ట్రాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము, శ్రీ రంగనాథం, ముద్దుగారే యశోద, ఓం సర్వాణి, జయ జయ దుర్గే, అన్నమాచార్య కీర్తనలు, శ్యామల మీనాక్షి, సీత కళ్యాణం మొదలైన అంశాలను చైత్ర, రూప, హరిణి, రిషిత, సమీక్షిత, శ్రీనిక, ప్రణీత, దక్ష, యుక్తశ్రీ, మోక్షిత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.



# లాలాపేట్ చౌరస్తాలో ప్రజాకవి అందే శ్రీ సంస్మరణ సభ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19... లాలపేట్ లో కవి అందెశ్రీ సంస్మరణ కార్యక్రమంలో భాగంగా పలువురు అందే శ్రీ చిత్ర పటానికి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఘట్కేసర్ లోనిప్రొ డిజిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన అందెశ్రీ సంస్కరణ సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను, తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నా అనిరుద్, సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఈ.ఎస్ రవి,వినోబా నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు బోట్ల నరేష్, సతీష్ పాల్గొన్నారు.



# రాజకేయ పార్టీలకు అతీతంగా

# లాలాపేట్ లో ప్రజాకవి అందే శ్రీ సంస్మరణ సభ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19... తార్నాక డివిజన్ లాలపేట్ లో కవి అందెశ్రీ సంస్మరణ కార్యక్రమం రాజకీయ పార్టీలకు అతీతంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అందే శ్రీ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఈ.ఎస్ రవి, బీజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్,కిరణ్ గౌడ్,టిఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సీహెచ్ సునీల్ ముదిరాజ్, మల్లికార్జున్,నాయకులు ప్రవీణ్ లాల్,సాయి యాదవ్,ప్రసాద్,స్వామి,విశాల్, మున్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# నాటక పోటీల్లో ప్రమోద్ రిత్వికకు బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19... దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక పోటీలు (క్షేత్రీయ్ హిందీ నాటక్ ప్రతియోగితా) లో ప్రమోద్ రిత్విక బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డు సాధించింది. ఈ పోటీలను సికింద్రాబాద్లోని రైల్వే నిలయం ఆడిటోరియంలో రెండు రోజులపాటు నిర్వహించారు. సీతాఫల్మండి డివిజన్ కు చెందిన రిత్విక ప్రస్తుతం వైదిక విద్యాలయ లో నాలుగో తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా ఆమెను రైల్వే అధికారులు, పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

# గిత్యాలలో జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టేడియంలో ఈ నెల 23వ తేదీ (ఆదివారం) రోజున మధ్యాహ్నము 12 గంటలకు జూనియర్, సీనియర్ విభాగాల జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు, ఇట్టి సెలక్షన్ ట్రయల్స్ లో పాల్గొని వారు ఆధార్ కార్డ్ తమ వెంట తీసుకురావాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సీనియర్ మెన్స్ విభాగంలోపాల్గొనేవారి బరువు 85 కిలోల లోపు ఉండాలని, ఉమెన్స్ విభాగంలో పాల్గొనే వారి బరువు 75 కిలోల లోపు ఉన్నవారు పాల్గొనవచ్చునని, ఎంపికైన క్రీడాకారులు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 11,12,13,14 తేదీలలో నిర్వహించబోయే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారు. జూనియర్ బాలుర విభాగంలోపాల్గొనబోయే క్రీడాకారులు 75 కిలోల లోపు బరువు కలిగి, 18-01-2006 తర్వాత జన్మించిన కావాలి. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 5, 6, 7 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. జూనియర్ బాలికల విభాగంలో పాల్గొనేవారు 65 కిలోల లోపు బరువు కలిగి, 31-12-2005 తర్వాత జన్మించిన వారు కావాలి. ఎంపికైన క్రీడాకారిణులు డిసెంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ వివరాలను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి, జిల్లా సెక్రటరీ రఘుపతి నాయక్, సభ్యులు వెల్లడించారు.



# నాలాల పనులలో వేగం

# పెంచాలని అధికారులను ఆదేశించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో నత్తనడకన జరుగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను పరిశీలించారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా అధికారులతో ఆమె మాట్లాడుతూ ఎస్ ఎన్ డి పి నాలా పనులు ఎందుకు నత్తనడక నడుస్తున్నాయని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఈ కాలనీలోని ప్రజలు చాలా కాలంగా మురుగు వర్షపు నీటి సమస్యల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని. పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదో సమగ్రంగా సమీక్ష చేసి, తక్షణమే సిబ్బందిని పెంచి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామ్, డీఈ, ఏఈ, ఎస్ఎన్‌డిపి విభాగాధికారులు, బిఆర్ఎస్ నాయకులు సుర్రెడ్డి కృష్ణారెడ్డి, అబ్దుల్లా, నబిల్ కాలనీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

## వరంగల్ రీజియన్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ బెజ్జారపు రవీందర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ రీజియన్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ బెజ్జారపు రవీందర్ కెరీర్ గైడెన్స్ గురించి వివరించడం జరిగింది. పదవ తరగతి నుంచి ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉంటే మంచి విద్య, ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ట్రిబుల్ ఐటీ లాంటి విద్యా ఉద్యోగ అవకాశాలు కూడా పదవ తరగతి నుంచి మొదలవుతాయని తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ పట్ల ఎక్కువ అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు తమ భవిష్యత్తు పదవ తరగతి నుండి మొదలవుతుందని, తమ లక్ష్యాలకు అనుగుణంగా వారికి తగిన సూచనలు చేయడం జరిగింది. అనంతరం మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, మాట్లాడుతూ బెజ్జారపు రవీందర్ ఇదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయ వృత్తి నుండి గ్రూప్-1 ఉద్యోగం సాధించి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ పదవులు చేపట్టి ప్రస్తుతం వరంగల్ రీజియన్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ గా



ఉండడం చాలా గర్వకారణమని, అలాగే విద్యార్థులు కష్టపడి చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ , రవీందర్, మల్లేశం, సత్యనారాయణ, అలీ రాజా, గంగాధర్, శివానందం, పారిపెల్లి గంగాధర్, శ్రీకాంత్, రాము, వనిత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# పురాతన గచ్చుబావి పరిరక్షణలో విద్యార్థుల సేవా స్ఫూర్తి

## - సేవ్ గచ్చుబావి కార్యక్రమంలో శిశు మందిర్ విద్యార్థులు



కల్వకుర్తి నవంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తిలో అత్యంత పురాతన చరిత్ర కలిగిన గచ్చుబావి శిథిలావస్థకు చేరుకోవడంతో దీని సంరక్షణ కోసం స్థానిక యువత 'సేవ్ గచ్చుబావి' పేరుతో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములమవుదామన్న తపనతో పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులు మరియు ఆచార్యులు బుధవారం స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మరియు ఆచార్యులు మాట్లాడుతూ...విద్యతో పాటు సమాజ సేవ కూడా అంతే ముఖ్యమని, ప్రత్యేకించి మన పురాతన దేవాలయాలు మరియు చారిత్రక సంపదను సంరక్షించడంలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో ప్రధానా చార్యులు, సేవకుల రాజు ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థులు, అలాగే సేవ్ గచ్చుబావి యువత పాల్గొన్నారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం:

కల్వకుర్తి నవంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహబూబ్నగర్ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి మరియు ఆమనగల్ వారి సౌజన్యంతో కంటి శుక్లాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రామ్ రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించి పేదవారికి కంటిచూపు సమస్య నుండి తమ వంతుగా లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుండి సేవలు అందించిందని మున్ముందు లయన్స్ క్లబ్ ద్వారా మరెన్నో వైద్య శిబిరాలను నిర్వహించి పేదవారికి వైద్యాన్ని చేరువ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుర్లపల్లి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, జిల్లా ఆప్తామిక్ ఆఫీసర్స్ బావండ్ల వెంకటేష్, వీరమల్లా వెంకటస్వామి, లయన్ క్లబ్ సభ్యులు కిషన్,మేకల శ్రీనివాసులు, దారమోని గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పురాతన కోట బురుజులు వాటి స్థలాలు పరిరక్షణకు

# అఖిల పక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22 న ధర్నా.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19.

కోరుట్ల పట్టణ చారిత్రక అస్తిత్వాన్ని ప్రతిబింబించే పురాతన కోట బురుజులు, వాటి స్థలాలు, మెట్ల బావి (కోనేరు) పరిరక్షణ కోసం అఖిల పక్షాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22 న ధర్నా నిర్వహించనున్నట్లు కన్వీనర్ చెన్న విశ్వనాథం పేర్కొన్నారు.బుధవారం సి ప్రభాకర్ భవన్ లో జరిగిన సమావేశంలో చెన్న విశ్వనాథం అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ10వ శతాబ్దం చాళుక్య%-%కాకతీయ కాలంలో నిర్మించిన కోనేరు తీవ్రంగా శిధిలస్థితికి చేరిందని, పరిసర ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కోరుట్ల కాల్వగడ్డకు ప్రతీకలా నిలిచిన పురాతన బురుజులు కూడా ప్రభుత్వం మరియు పట్టణాభివృద్ధి అధికారుల నిర్లక్ష్యంతో కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆరోపించారు. ఈ చారిత్రక నిర్మాణాలు, స్థలాల సంరక్షణ కోసం అఖిల పక్షాలు, ప్రజాసంఘాలు కలిసి ఈ శనివారం, 22 నవంబర్ 2025న, ధర్మ పోరాటం చేపట్టాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు చెన్న విశ్వనాథం %-% సి పి ఐ జిల్లా కార్యదర్శిపేట భాస్కర్ %-% ప్రజాసంఘాల జెఏ సి అధ్యక్షులుమహమ్మద్ ముజాహిద్ సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ఢ% యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు తెలుగుదేశం పార్టీ అథాక్ మెంబర్



పోతని సత్యం బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏం,డి అన్వర్, భూపెల్లి నగేష్, నాయకులు రాస భూమయ్య, ఎఐటియుసి నేత సుతారి రాములు, ముక్రం, రాసకొండ పెద్ద దేవన్న తదితరుల కలిసి కోరుట్ల చారిత్రక వారసత్వాన్ని కాపాడేందుకు ప్రజల మద్దతు కోరారు.



# ఘనంగా శ్రీ ధనలక్ష్మి సమేత

# శ్రీ ధన్వంతరి స్వామి కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము జగిత్యాల లో ఘనంగా ప్రారంభమైన శ్రీ ధన్వంతరి జయంతోత్సవము, శ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామి కళ్యాణ మహోత్సవ మూడవ రోజు నవంబర్ 19 మంగళ వారం కార్తీక మాసం శుక్ల పక్షం త్రయోదశి ఉ.గం. 5.15 ని.ల కు సుప్రభాత సేవ, అభిషేకములు. ఉ.గం. 10-15 శ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామి వారి కళ్యాణ మహోత్సవము కనుల పండుగ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వొడ్నాల శ్రీనివాస్-లత, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్- గీత, వడ్ల గట్ట శంకర్, వడ్లగట్ట గోపి- స్వాతి, పెద్ది శ్రీనివాస్ -మహేశ్వరి, తిరుపతి -సునీత, సాయిరాణి, రాజేష్, అర్చకులు ప్రణయ్, నరేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19.

కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న , ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి ఘన నివాళి అర్పిస్తూ దేశాన్ని నడిపించిన చరిష్మా గల వివాదాస్పద రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యులు . ఉక్కు మహిళా భారత తొలి మహిళా . 1959 లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరా గాంధీ .ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానీయురాలు .1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ తుది శ్వాస విడిచారు .భారతీయుల మహిళ కి రాజకీయ రంగంలో వారి శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ ,నాటికి , నేటికి దశ , దిశ చూయించిన గొప్ప మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ వారు నేడు లేని లోటు తీర్చలేనిది అన్నారు ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా పిలువబడే ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ,



నాయకుల ప్రజల హృదయాల్లో ఎప్పటికి చిరస్మరణీయులుగా ఉంటారని అన్నారు.ఇట్టి జయంతి కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఉన్నత లక్ష్యాల వైపు ధైర్యంగా అడుగేయండి"

## -విద్యా కమిషన్ ఛైర్పర్సన్, అకునూరి మురళి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19....

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, ధైర్యంగా కృషి చేయండంని విద్యా కమిషన్ ఛైర్పర్సన్, అకునూరి మురళి అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ %ఢ% సోషల్ సైన్సెస్ (యూ.సి.ఏ. అండ్ ఎస్.ఎస్.), ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ కార్యక్రమం-2025లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన ద్వారా ప్రయోజనం పొందండని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం అన్నారు. విద్యార్థుల ఉద్దేశించి క్రమం తప్పకుండా హాజరు కావాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులకు అకడమిక్ వాతావరణం, విభాగాధిపతుల కార్యకలాపాలు, సహాయక వ్యవస్థలు మరియు కళాశాల యొక్క మొత్తం లక్ష్యాలను అవగాహన కల్పించటంకోసం ఈ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా సి.హెచ్. వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో ఎం.ఏ. ఫిలాసఫీ విద్యార్థిగా ఉన్నప్పటి తన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆయన విద్యార్థులలో అంకితభావం, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ (జనరల్) డా. కొండ నాగేశ్వర రావు, వైస్-ప్రిన్సిపాల్ (హాస్టల్స్ అండ్ మెస్) డా. కె. బాలు నాయక్, డీన్, సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి, విభాగాల అధిపతులందరూ, అకడమిక్ కోఆర్డినేటర్ డా. పి. స్వాతి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డా. సి. ఎస్. స్వాతి, డిప్యూటీ రిజిస్ట్రార్ కె. ఎ. సామ్సన్, పి. లింగారెడ్డి 400 మందికి పైగా ఎం.ఏ. ప్రథమ సంవత్సర విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన నిరుపేదలకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "ప్రభుత్వం పేద వర్గాల జీవిత ప్రమాణాలను పెంచే దిశగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. వాటిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ఆర్థిక సహాయ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ, ఆరోగ్య వంటి ప్రధాన పథకాలు లబ్ధిదారులకు నిజమైన నిరుపేదలు మాత్రమే కావాలని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది" అని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి,వారికి ఆర్థిక, సామాజిక సహాయాన్ని అందించడంలో సక్రమంగా పని చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాక, పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను నిర్ధారిస్తూ, ప్రభుత్వం ప్రతి గ్రామంలో సమగ్ర స్థాయిలో అవసరమైన సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలాసంజీవ్ యాదవ్, కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కౌన్సిలర్ లు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# జాన్సీ రాణి - నేటి తరానికి శాశ్వత ప్రేరణ

## - నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్

కల్వకుర్తి నవంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో వీర వనిత ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి కల్వకుర్తి నగరంలోని న్యూ ఎరా జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో ధైర్యం, దేశభక్తి, త్యాగం అనే విలువలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన మహానుభావులలో జాన్సీ రాణి లక్ష్మీబాయి స్థానం అగ్రగణ్యంగా నిలుస్తుంది. ఆమె జీవితం ఒక మహిళ ఏ స్థాయికి ఎదగగలదో, ఏ విధంగా తన దేశం కోసం పోరాడగలదో చెప్పే మహోన్నత గాథ. నేటి తరానికి ఆమె కేవలం చారిత్రక వ్యక్తి మాత్రమే కాదుబీ ఆమె ఒక ఆత్మవిశ్వాసానికి, నిబద్ధతకు, నిస్వార్థ సేవకు ప్రతీక 1828 నవంబర్ 19న జన్మించిన మణికర్ణికా (మణు) చిన్న వయసులోనే గుర్రపు స్వారీ, విలువిద్య, ఖడ్గ విద్య, కుస్తీ వంటి సైనిక శిక్షణ పొందింది. అప్పుడు మహిళలు ఇలాంటి శిక్షణలు తక్కువగా తీసుకునే కాలం. కానీ ఆమె ధైర్య స్వభావం బాల్యంలోనే బయటపడింది. సరికొత్త ఆలోచనలు, దృఢసంకల్పం ఆమెను ఇతరుల కంటే ప్రత్యేకురాలిగా నిలబెట్టాయి. మణికర్ణికా ఝాన్సీ రాజు గంగాధర్ రావును వివాహం చేసుకుని "లక్ష్మీబాయి"గా మారింది. రాజ్యపాలనలో ప్రజల పట్ల మమకారం, న్యాయాన్ని కాపాడే ధోరణి ఆమెను ఒక ఆదర్శ రాణిగా తీర్చిదిద్దాయి. రాజకుమారుడు మరణించడంతో దత్తపుత్రుడిని వారసుడిగా నిర్ణయించినా, బ్రిటిష్ వారి "ల్యాప్సు సిద్ధాంతం" పేరుతో ఝాన్సీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఝాన్సీ రాణి బ్రిటిష్ల అన్యాయాన్ని అంగీకరించలేదు. "నేను నా ఝాన్సీని ఎట్టి



పరిస్థితుల్లోనూ ఇవ్వను" అన్న ఆమె మాట అప్పటి నుంచి నేటివరకు భారతీయుల హృదయాల్లో శక్తి నింపుతుంది. ఝాన్సీని రక్షించడానికి ఆమె సైన్యాన్ని సన్నద్ధం చేసి స్త్రీలతో కూడిన ప్రత్యేక దళాలను కూడా ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ యాదవ్ ,పాఠశాల యాజమాన్యం, కార్యకర్తలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

